# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం /జులై 02 / 2023

https://vijayamdaily.com











## పరీక్షల ప్రక్రియకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవు

**- తప్పు చేసిన వారిపై ఉపేక్షించేది లేదు**

**- జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

ఖమ్మం, జూలై 1(విజయం న్యూస్): పరీక్షల ప్రక్రియకు విఘాతం కల్గించే చర్యలను ఏ దశలోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం టీఎస్పీఎస్సి గ్రూప్-4 పరీక్షల సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో జరిగిన సంఘటనను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షా కేంద్రంలో ఉదయం పూట పరీక్ష వ్రాసిన నలుగురు అభ్యరులు, పరీక్ష అనంతరం ఇన్విజిలేటర్ కి పూరించిన ఓఎంఆర్ పత్రాలు ఇవ్వకుండా, పరీక్షా కేంద్రం నుండి వెళ్ళడానికి ప్రయత్నించారన్నారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులు అభ్యర్థులను వారించి, ఓఎంఆర్ పత్రాలతో బయటకు వెళ్లకుండా అడ్డగించినట్లు తెలిపారు. ఇన్విజిలేటర్ మాట వినకుండా, వారి విధులకు ఆటంకం కల్గించి, ఓఎంఆర్ పత్రాలతో బయటకు వెళ్లినందుకు ఆ నలుగురు అభ్యర్థులపై చర్యలు తప్పవని, అభ్యర్థులను మధ్యాహ్న పరీక్షకు అనుమతిని నిరాకరించినట్లు కలెక్టర్ అన్నారు. ఉద్యోగాల కోసం ఎంతో కష్టపడి, ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి పరీక్షలు వ్రాస్తున్న అభ్యర్థుల ఆశలను వమ్ముచేసే ఇలాంటి సంఘటనలు సహించేది లేదని, అభ్యర్థులు ఈ విధంగా ఎందుకు చేశారో పూర్తి విచారణ చేపట్టి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినచర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు.

# విజయం

- అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 08

ఆదివారం /జులై 02 / 2023

https://vijayamdaily.com




## సంభానిని కలిసిన ఎమ్మెల్యే సీతక్క

### తెలంగాణ జన గర్జన బహిరంగసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన సీతక్క

(ఖమ్మంప్రతినిధి–విజయం న్యూస్)

ఖమ్మంలో జరగబోవు తెలంగాణ జన గర్జన బహిరంగసభకు తెలంగాణ ప్రదేశ్ బహిరంగసభ విజయవంతం చేయుటకు కాంగ్రెస్ కమిటి నియమించిన సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం కల్లూరు మండలం రామకృష్ణాపురం గ్రామంలోని సంభాని క్యాంప్ కార్యాల యం నందు మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్య క్షులు సంభాని చంద్రశేఖర్ ని కలుసుకొని బహిరంగసభ విజయవంతం చేయుటకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీ జనసమీకరణతో పాటు పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్, మహిళా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలకు తగు సూచనలు చేయడం జరిగినది.






విజయం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం /జులై 02 / 2023
https://vijayamdaily.com



# భట్టి పాదయాత్రకు బ్రహ్మారథం పట్టిన ఖమ్మం

- పీపుల్స్ మార్చ్ డప్పుల మోతలతో దద్దరిల్లిన ఖమ్మం గుమ్మం
- గజ్జె కట్టి నాట్యమాడిన గద్దర్, డప్పు కళాకారులు
- పాదయాత్రలో అడుగలో అడుగేసిన మాణిక్యరావు ఠాక్రే, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, సీతక్క



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం ఖమ్మం చేరుకున్న సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 108వ రోజు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కోదాడ ఎక్స్ రోడ్డు నుంచి ప్రారంభమై వరంగల్ ఎక్స్ రోడ్, మున్నేరు బ్రిడ్జి, డిసిసి ఆఫీస్, ఇల్లందు ఎక్స్ రోడ్, శ్రీ శ్రీ సెంటర్ వరకు కొన సాగింది. ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 108 రోజుల పాటు పాదయాత్ర చేసి ఖమ్మం గుమ్మంలో అడుగుపెట్టిన జన నాయకుడికి ప్రజలు జేజేలు పలికారు. కోదాడ ఎక్స్ రోడ్ నుంచి డప్పు, డోలు కళాకారులు గజ్జె కట్టి నృత్యాలు చేస్తూ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో కొట్టిన డప్పుల మూతలు ఖమ్మం గుమ్మంలో దద్దరిల్లాయి. ఒగ్గు డోలు కళాకారులు తమ విన్యాసాలను ప్రదర్శించగా మహిళా డప్పు కళాకారులు ఆటపాటలతో అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు.


➤ వివరాలు 02లో..


# ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, జూలై 1(విజయం న్యూస్):** ప్రతీఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యక్తిగత సహాయకులు బిట్టా ప్రవీణ్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా క్షయ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చికిత్స పొందుతున్న వారి సౌకర్యార్థం (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబులిటీ క్రింద ) సెంచరీ పరుపులను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సేవచేయాలనే తలంపు చాలా ఉన్నతమైనదని, పేద రోగులకు 25 కార్పొరేట్ పరుపులను అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను కలెక్టర్ అభినందించారు. చికిత్స పొందుతున్న రోగులకు ఆయన పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరరావు, జిల్లా క్షయ నివారణాధికారి డా. వరికూటి సుబ్బారావు, జిల్లా ప్రధాన



ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డా. బి. వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ డా. శ్రీనివాసరావు, సిబ్బంది జయపాల్, శ్రీకాంత్, పే బ్యాక్ సొసైటీ ఫౌండర్ జంగం లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.




# విజయం

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఆదివారం /జులై 02 / 2023

https://vijayamdaily.com






- సీఎల్పీనేత భట్టి పాదయాత్ర ముగింపు సభ నాడు గర్జించబోతున్న కాంగ్రెస్
- హోరెత్తుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర
- ఖమ్మంలో ముగింపు బహిరంగ సభ
- నగరంలో ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలు, ఫ్లెక్సీలు
- మూడు రంగుల తోరణాల మధ్య వెలుగుతున్న పట్టణం
- ముఖ్య అతిథిగా వస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- 1360 కిలో మీటర్ల పాదయాత్ర పూర్తి చేసిన భట్టి
- రాహుల్ గాంధీ ప్రత్యేక ఏర్పాట్లు
- రాష్ట్ర కాంగ్రెస్ కేడర్ లో కొత్త జోష్
- కేడర్‌లో స్ఫూర్తి నింపిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

# నేడు ఖమ్మంలో తెలంగాణ గర్జన సభ

వివరాలు 07లో..

## తెలంగాణను కమ్మేసిన కాంగ్రెస్ మేనియా

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలో కాంగ్రెస్ గర్జించబోతుంది.. ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రభుత్వ వైఖరిపై నిప్పులు మారే అవకాశం ఉంది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ (హాథ్ సే హాథ్ జోడో) పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన జన గర్జన సభకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రానుండడంతో రాష్ట్రంలోని అన్ని దార్లు ఖమ్మం నగరం వైపే పరుగులు తీస్తున్నాయి. అగ్రనేత రాహుల్ గాంధీనే భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభకు హాజరవుతుండడంతో కాంగ్రెస్ పార్టీ ఈ సభను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నసుమారు ఐదారు లక్షల మందితో జనగర్జన సభను విజయవంతం చేయాలని లక్ష్యంతో అన్ని సిద్ధం చేశారు. భట్టి విక్రమార్క పాదయాత్ర ఇప్పటికే రాష్ట్రంలోని 17 జిల్లాలు, 36 నియోజకవర్గాల మీదుగా 1360 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. భట్టి పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో.. కేసీఆర్ ఏకచ్ఛత్రాధిపత్య రాజకీయాలకు భట్టి విక్రమార్క భరత వాక్యం పలికాడని రాజకీయ వర్గాల్లో ఇప్పటికే బలంగా వినిపిస్తోంది.ంది.

## ముల్వాను చంపేస్తారా..?

# దమ్ముందా..?

## మదమెక్కినదా..!మతి తప్పినదా..?



- ఐఏఎస్... ఐపీఎస్ బీఆర్ఎస్ పార్టీ తొత్తులా....
- చంపుతామని బెదిరించడం కాదు నా అనుచరుల వెంట్రుకలు కూడా పీకలేరు
- మాకేమి జరిగిన సీఎం కేసీఆర్ దే పూర్తి బాధ్యత
- ఎన్ని కుయుక్తులు పన్నినా సభ జరిగి తీరుతుంది
- ఎవడబ్బా సొత్తు అని ఆర్టీసీ బస్సులను మాకు ఇవ్వలేదు
- మేమేమన్నా ఉచితంగా ఇవ్వమని అడిగామా..?
- విలేకర్ల సమావేశంలో మండిపడిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):

లక్షలాది మంది గుండె చప్పుడైనా కాంగ్రెస్ పార్టీలో నా అభిమానుల కోరిక మేరకు చేరతావుంటే అది జీర్ణించుకోలేని రాక్షస బీఆర్ఎస్ ప్రభుత్వం రకరకాల కుయుక్తులు పన్నుతూ సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు కూడా బీఆర్ఎస్ పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తు వారి అండదండలతో తమకున్నా అధికార మదంతో రకరకాలుగా నన్ను, నా అనుచరులను ఇబ్బందులు పెట్టే కుత్రలు చేస్తూ వస్తున్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి లాభం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో రాహుల్ గాంధీ సభ కోసం జనాలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను అద్దెకు కావాలని కోరితే ప్రజాప్రతినిధులకు దాసోహమై బస్సుల కేటాయింపుకు అధికారులు అనుమతి ఇవ్వలేదు. దీంతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పై నా పై ఉన్న అభిమానంతో తరలిరావాలని స్వచ్ఛందంగా జీవులు, డీసీఎంలు ఇతరత్రా రవాణా సౌకర్యాల ద్వారా రావాలని ఏర్పాట్లు చేసుకుంటూ పోతుంటే పిరికిపందల్లా చెక్ పోస్టుల దగ్గర వాహనాలను ఆపేందుకు ఆదేశాలు ఇచ్చారు.

వివరాలు 07లో..

# భట్టి పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన ఖమ్మం



మొదటి పేజీ తరువాయి..

పాదయాత్రలో ఆడ బిడ్డలు, అక్క చెల్లమ్మలు పెద్ద ఎత్తున పాల్గొని భట్టి కరచాలనం ఇచ్చేందుకు పోటీపడ్డారు. జై కాంగ్రెస్.. జై సోనియమ్మ.. అంటూ నినాదాలతో ఖమ్మం పట్టణం మార్మోగింది. స్వచ్ఛందంగా తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భట్టి విక్రమార్క పాదయాత్రకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. డివైడర్ల మీద నిలబడి.. ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు ప్రజలు ఎగబడ్డారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా అత్యంత క్రమశిక్షణతో కార్యకర్తలుపాదయాత్రలో పాల్గొన్నారు.

### దారి పొడవున ప్రజలను కలుస్తూ...

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో దారి పొడవున ప్రజలకు అభివాదం చేశారు. రోడ్డు కిరువైపులున్న మహిళలను రైతులను కర్షకులను కార్మికులను ప్రయాణికులను కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు శిబిరంలో ఖమ్మం జిల్లా జర్నలిస్టులు వచ్చి భట్టి విక్రమార్కకు పూల బొకే అందజేసి పాదయాత్ర విజయవంతం చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను కూడా పాదయాత్రలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడానికి కృషి చేయాలని కోరగా నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఇండ్లు లేనివారికి ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వడమే మొదటి ప్రాధాన్యతగా పెట్టుకుంటామని చెప్పారు. అదేవిధంగా ర్యాలీలో హమాలీ కార్మికులు వారి సమస్యలు చెప్పగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భట్టి విక్రమార్క పాదయాత్రకు పీరల్స్ లో పనిచేస్తున్న సిబ్బంది ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పెద్ద ఎత్తున భట్టి విక్రమార్క పాదయాత్రకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.

### భట్టి పాదయాత్రలో ఏఐసిసి జనరల్ సెక్రెటరీ మాణిక్ రావు ఠాక్రే

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం నాడు రాత్రి ఖమ్మంలో కొనసాగుతుండగా ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ మాణిక్రావు ఠాక్రే , ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, పిసిసి మాజీ అధ్యక్షులు విహెచ్ హనుమంతరావు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు, పిసిసి మాజీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కుసుమ కుమార్ తదితర కాంగ్రెస్ నేతలు పీపుల్స్ మాస్ పాదయాత్రకు సంఘీభావం తెలిపి భట్టి విక్రమార్క అడుగులో అడుగులు వేస్తూ డీసీసీ కార్యాలయం నుంచి ఇల్లందు సెంటర్ వరకు నడిచారు.



### భట్టి పాదయాత్రలో శ్రీధర్ బాబు

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు శనివారం నాడు రాత్రి ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే, దుద్దిల్ల శ్రీధర్ బాబు ఖమ్మం జిల్లా కేంద్రానికి వచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. భట్టి విక్రమార్కతో కలిసి ఇల్లందు సెంటర్ నుంచి శ్రీ శ్రీ సెంటర్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా దారి పొడవున ప్రజలకు అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ వారిద్దరూ పాదయాత్రను ముందుకు కొనసాగించారు.

## మువ్వాను హత్య చేస్తామంటూ పోస్టర్లు వెలిసింది వాస్తవం కాదు

### మీడియా, సామజిక మాద్యమాలలో వస్తున్న ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదు: సిపి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మువ్వా విజయ్ బాబు ను చంపుతామంటు పోస్టర్లు వెలిసినట్లు మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలకు, వార్తలకు ఏలాంటి ప్రాధమిక అధారాలు పోలీసుల విచారణలో లభించలేదని, అదేవిధంగా ఈ ఘటనపై ఏవరు కూడా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయలేదని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సామజిక మాద్యమాలలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గతంలో ఎప్పుడు మువ్వా విజయ్ బాబు గారికి ప్రాణహాని వుందని అతను కాని వారి తరపున గాని ఎవరు పోలీసులకు ఫిర్యాదు చేసిన సందర్భాలు జిల్లాలో లేవని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం పోలీస్ శాఖలో వున్న ముప్పు జాబితాలో కూడా మువ్వా విజయ్ బాబు గారి పేరు లేదని స్పష్టం చేశారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఊహాజనితమైన తప్పుడు కధనాలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పటిస్తూ ప్రశాంతంగా వున్న జిల్లాలో అలజడి సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలిస్ కమిషనర్ తెలిపారు.

## బిఆర్ఎస్‌కు కోరం గుడ్ బై

### ఆయనతోపాటు స్థానిక సర్పంచ్లు ఎంపీటీసీలు పెద్ద ఎత్తున రాజీనామా ఒక జడ్పిటిసి, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కూడా రాహుల్ సభలో కాంగ్రెస్‌లో చేరిక

(ఇల్లెందు-విజయం న్యూస్)



బిఆర్ఎస్‌కి మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ సిద్ధాంతం బాగోలేకనే కారు దిగినట్లు స్పష్టం చేశారు. తన వెంట భారీ సంఖ్యలో సర్పంచ్లు, ఎంపీటీసీలు ,మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు నేడు జనగర్జన సభకు హాజరవుతారని అక్కడే రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతామన్నారు. తన హయాంలో సీతారామ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరిగితే ప్రస్తుత ఉన్న పర్యాయం పరిపాలనలో సీతారామ ప్రాజెక్టు ఊసే లేకుండా పోయింది అన్నారు. అందుకే సొంత పార్టీ గూటికి చేరుతున్నానని బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెబుతానని పిలుపునిచ్చారు. నేడు జరిగే జనగర్జన సభకు భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు సహచరులు స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు.





## ఐటీసీ పరిశ్రమ వైద్యులకు ఐఎన్టీయూసి మిత్రపక్షాలు ఆధ్వర్యంలో ఘన సన్మానం

**బూర్గంపహాడ్, జూలై 01(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ పరిశ్రమ నందు శనివారం డాక్టర్స్ డే సందర్భంగా ఐటీసీ పరిశ్రమలో పనిచేస్తున్న వైద్యులకు ఐఎన్టీయూసి మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు ఈ సమాజానికి చేస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవి అని కొనియాడారు.కరోనా సమయంలో సామాన్య ప్రజానీకం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కబిక్కుమంటూ గడుపుతుండగా వైద్యులు మాత్రం తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజలకు వైద్యం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు,కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.







చలో ఖమ్మం
కదలిరండి..తరలిరండి..
ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ
పొంగులేటి శీనన్న
తన అనుచరులతో శ్రీ రాహుల్ గాంధీ గారి సమక్షంలో
ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్బంగా
తెలంగాణ
జన గర్జన
ఈ రోజు
సా||4.00 నుండి
SR గార్డెన్స్ వెనుక
ఖాళి స్థలంలో, వైరా రోడ్, ఖమ్మం
Concept & Desgined : PR ZONE

# ప్రజా సమస్యలు పరిష్కారించాలి

## భవన నిర్మాణ కార్మిక శాఖ సమావేశం ఏర్పాటు చేసిన సారపాక సిపిఎం పార్టీ

**బూర్గంపహాడ్, జూలై 01(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయం లో భవన నిర్మాణ కార్మిక శాఖ సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన భవననిర్మాణ కార్మిక సంఘం సలహాదారులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..జూలై నెల 14న ఐటిసి పిఎస్పీడీ మేనేజ్మెంట్ తలపెట్టిన పబ్లిక్ మీటింగులో స్థానికంగా ఉన్న చదువుకున్న నిరుద్యోగులకు ఐటిసిలో ఉద్యోగాలు కల్పించాలని ఎస్టి,ఎస్సి,బిసి,మైనార్టీ కుటుంబాలకు పేపరు బోర్డులో స్థానికులకు కల్పించట్లేదని అన్నారు.అదేవిధంగా కాలుష్యం కోరల్లో స్థానికంగా ఉన్న ప్రజలు బలి పశువుల అవుతున్నారని, డెంగ్యూ మలేరియా లాంటి జబ్బులు ప్రజలు ఎదుర్కొంటున్నారని, ఇబ్బందులకు గురవుతున్నారని అంతే కాదు కార్మికులు డ్యూటీ కి పోయేవారికి వచ్చేవారికి రోడ్లు పైన సరైన భద్రత లేదని అన్నారు ప్రమాదంలో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్టు కార్మికులు 40 సంవత్సరాలు ఐటిసిల్లో పనిచేసే రిటైర్ అయిన



కార్మికులకు ఐటీసీ మేనేజ్మెంట్ నుండి ఎటువంటి ఆర్థికంగా సాయం లేదని కేవలం పర్మెంటు కార్మికులకె ఐటిసి మేనేజ్మెంట్ తన సొంత బిడ్డల్లాగా చూసుకుంటుందని క్యాజువల్ కార్మికుల్ని బానిసలుగా వాడుకుంటున్నారని,అందుకోసం వారు రిటైర్మెంట్ కు కనీసం మేనేజ్మెంట్ 10 లక్షల రూపాయలు ఆర్థికంగా సాయం చేయాలని అన్నారు.చుట్టుపక్కల ఉన్న ఫారెస్ట్ భూములు మొత్తం ఐటిసి మేనేజ్మెంట్ కు అప్పనంగా ఫారెస్ట్ అధికారులు కంపెనీకి ఇస్తున్నారని అని అన్నారు.ఎస్టివాళ్లుకు రెండు ఎకరాలు సాగు చేసుకోవటానికి ఇవ్వని ఫారెస్ట్ అధికారులు ఐటిసి పిఎస్పీడీకి వందల ఎకరాలు ఇస్తున్నారని అన్నారు కాలుష్యం ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్యం కోరలలో ప్రాణాలు కోల్పోతున్నారని.ఈ సమస్యల పైన ప్రతి ఒక్కరూ స్పందించాలని అవసరమైతే గట్టిగా ఆందోళన చేయటానికి ప్రజల ముందుకు రావాలని కోరారు.అదే కాదు పబ్లిక్ మీటింగు గ్రామపంచాయతీ ఆఫీసులో పెట్టాల్సిన అవసరం ఉంది లేదా బూర్గంపాడు ఎంపీడీవో ప్రాంతంలో నిర్మించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది కొన్ని పంచాయతీలని ఎంపిక చేసుకొని ప్రచారం చేస్తున్నారని అది కరెక్ట్ కాదని ఈ మండలంలో అన్ని గ్రామాలలో ఐటిసి పిఎస్పీడీకి సంబంధించిన ఫ్యాక్టరీలు ఉన్నాయని మండలంలోఅభివృద్ధి చెందుతున్న ఐటిసి పిఎస్పిడి కి సంబంధించిన ఫ్యాక్టరీలు చుట్టుపక్కల గ్రామాలలో అనేక గోడములు పెరిగాయని ఫ్యాక్టరీలు పెరిగాయని అట్టల ఫ్యాక్టరీలు గాని పేపరు లోడింగ్ అన్లోడింగ్ సుమారు 40 దాకా ఉండొచ్చని అందుకు మేనేజ్మెంట్ వెంటనే ఈ సమస్యల పైన పరిష్కారం మార్గాన్ని చూపించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో వై అప్పారావు,తోట మల్లయ్య, నూనె వెంకన్న, భూక్యా అనుమ, ఓర్సు,పండు, వీరస్వామి, గుగులోతు వీరన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బూర్గంపహాడ్, జూలై 01(విజయం న్యూస్)**

ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపాడు మండలంలో బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీ లత మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రాణప్రాయ స్థితి లో ఉన్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి కింద చికిత్స కు తగిన సహాయం బాధితులకు ఆందిస్తుందని అన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం పూర్తి భరోసా కాల్పిస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బూర్గంపహాడ్ పంచాయతీ గౌతమిపురంకి చెందిన బి వేణు చందు కి 60,000 వేలు చెక్కును అందజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం,యూత్ అధ్యక్షుడు గోనెల నాని, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాదిక్ పాషా, వార్డు మెంబర్ సౌకత్ అలి, మాజీ జెడ్పిటిసి భూపాల్లి నరసింహారావు, గోనెల నరసింహారావు, తోకల శ్రీను, మేకల నరసింహరావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బండ్ల తులసి, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# టాయిలెట్లు లేక భక్తులు ఇక్కట్లు

**ఏన్కూరు జూలై 1 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో టాయిలెట్లు లేక భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. ఏళ్ల తరబడి మరుగుదొడ్లు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ, పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈ దేవాలయంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ మరుగుదొడ్ల నిర్మాణం పై దృష్టి సారించకపోవడం శోచనీయం.ఏన్కూరు మండలం తో పాటు పరిసర మండలాలు, ఇతర జిల్లా నుంచి భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు. శని, ఆది సోమ వారాల్లో భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. అన్న ప్రాసన్నలు, కళ్యాణాలు,దేవాలయానికి సంబంధించిన బ్రహ్మోత్సవాలు తదితర కార్యక్రమాల సందర్భాలలో భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. అయితే ఇతర సౌకర్యాలు ఉన్నప్పటికీ మరుగుదొడ్ల సౌకర్యం లేదు. దీంతో ప్రధానంగా మహిళ భక్తులు ఇబ్బంది పడుతున్నారు. వీటి విషయంలో దాతలు తమ సహకారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు. దేవాలయానికి నూతనంగా ఏర్పాటైన పునరుద్ధరణ కమిటీ కూడా మరుగుదొడ్ల నిర్మాణ విషయమై దృష్టి సారించింది. త్వరితగతిన వీటినిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు.

# వైద్యులను సన్మానించిన బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, జూలై 01(విజయం న్యూస్)**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బూర్గంపహాడు, మోరంపల్లి బంజార ప్రభుత్వ ఆరోగ్య కేంద్రలలో వైద్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత.ఈ కార్యక్రమన్ని ఉదేశించి మాట్లాడుతూ కరోనా లాంటి కష్టకాలంలో కూడా భయపడకుండా సేవాలాంధించిన మహనీయులు వైద్యులు, అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు అని ప్రత్తికొక్కరి నమ్మకం, వైద్యం అంటే ఒక వృత్తి ల కాకుండా ప్రాణాలు నిలబెట్టే మహా శక్తి గా మానవ రూపంలో ఉన్న దైవ శక్తిగా ప్రజలు నమ్మితారు అన్నారు. సమాజంలో అత్యంత పవిత్రమైన కీలకమైన వృత్తి వైద్యం,ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు దేవుడిలా కొలుస్తారు అన్నారు, ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, యూత్ అధ్యక్షుడు గోనెల నాని, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాదిక్ పాషా, వార్డు మెంబర్ సౌకత్ అలి, మాజీ



జెడ్పిటిసి భూపాల్లి నరసింహారావు, బంజార గ్రామకమిటీ అధ్యక్షులు కైపు కాగేందర్ రెడ్డి, మండల బీసీ సేల్ అధ్యక్షులు పెద్ద వీర్రజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాదె నర్సి రెడ్డి, గంగుల చంద్రశేఖర్, జక్కిరెడ్డి మల్లారెడ్డి,గోనెల నరసింహా రావు, తోకల శ్రీను, మేకల నరసింహరావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వజ్రాల జమలారెడ్డికి డాక్టర్ మట్టా దయానంద్ నివాళి

**తల్లాడ జులై 01 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వజ్రాల జమలారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమలారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని, ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు(కె.వి), వడ్డే రామారావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పొన్నం కృష్ణయ్య, చింతల నరేష్ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఏపీజీవీబీ విస్తృతంగా సేవలు

## ఏపీజీవీబీ మేనేజర్ శివ సతీష్

**తల్లాడ జులై 01 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామపంచాయతీలో బ్యాంకు మిత్రగా పనిచేస్తున్న తాళ్లూరి వెంకటరమణకు ప్రింటింగ్ మిషను తల్లాడ బ్యాంక్ మేనేజర్ శివ సతీష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఖాతాదారులు వారికి వచ్చిన నగదు తీసుకోవాల్సిందిగా కోరారు. ప్రతి ఖాతాదారుడు తీసుకుని డబ్బులు వెంటనే మిషన్ ద్వారా ప్రింట్ అవుట్ చేసుకుని అసలు నావి విలువ తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ శివ సతీష్ చానల్ మేనేజర్ మురళి బ్యాంకు మిత్ర తాళ్లూరి వెంకటరమణ ఖాతాదారులు సావిత్రి సంగయ్య రాధమ్మ ఎంకటి పుల్లమ్మ సుజాత రుక్మిణి రాణి లక్ష్మి నరసింహారావు అనూష తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మరావుపేట హై స్కూల్‌కి మోత్కూరి చేయూత

**ఏన్కూరు జూలై 1 (విజయం న్యూస్)**

తిమ్మారావుపేట గ్రామ ప్రముఖులు మోత్కూరి మహీధర్ కుమార్ కుమారుని జ్ఞాపకార్థం 50 వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వితరణగా అందజేశారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన నగదుకు వచ్చే వార్షిక ఆదాయాన్ని 9వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ, గ్రామ ప్రముఖులు మోత్కూరు వెంకటేశ్వరరావు, మోత్కూరు సత్యం బాబు పార్థసారథి, జనార్ధన్, గోపి, రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు



## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం

### జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ దినోత్సవ వేడుకలు

**బూర్గంపహాడ్, జూలై 01(విజయం న్యూస్)**

ఐటిసి అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక (రోటరీ డిస్ట్రిక్ట్ 3150), జాతీయ వైద్యుల దినోత్సవం, జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక వైద్యులు డాక్టర్. సాహితీ, డాక్టర్. స్పందన, డాక్టర్. శ్రీక్రాంతి,ఐటీసీ పిఎస్పిడి మెడికల్ ఆఫీసర్ విజయ కుమార్‌లను సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు. ఈ గౌరవ అతిథులు యూనిట్ హెడ్ సిద్దార్థ మోహంతి, హరినారాయణ,శ్యామ్‌కిరణ్, మాజీ అధ్యక్షుడు టీఎస్ భాస్కరరావు చేతుల మీదుగా సన్మానం స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ భద్ర అధ్యక్షుడు జయంత్ కుమార్ దాస్, కార్యదర్శి కెవిఎస్ గోవిందరావు నిర్వహించారు. వీరితో పాటు సాయిరామ్, ప్రతాప్, మల్లేశ్వరరావు, శ్రీను, సురేష్ కోకిరాల, చాంద్ బాషా, సౌరవ్ ముఖర్జీ, పాకాల దుర్గా ప్రసాద్, సత్య నారాయణ, బసప్ప రమేష్, మురళీకృష్ణ, వివిఎన్ ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**163 పరీక్ష కేంద్రాల్లో 49,774 మంది విద్యార్థులు హాజరు**

**పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, సీపీ**

**ఖమ్మం, జూలై 01(విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా శనివారం జరిగిన గ్రూప్-4 పరీక్షలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 163 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, 49774 అభ్యర్థులకు గాను ఉదయం మొదటి సెషన్ కు 40170 (80.70%), మధ్యాహ్నం రెండో సెషన్ కు 39968 (80.30%) అభ్యర్థులు హాజరై పరీక్షలు వ్రాసినట్లు ఆయన తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని అన్ని హాళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ఐడిఓసిలో 10 ఫోన్లతో ప్రతి పరీక్షా కేంద్రంపై అనుక్షణం నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. 33 రూట్లను ఏర్పాటుచేసి, 66 మంది రూట్ ఆఫీసర్లను, ప్రతి సెంటర్ కి గెజిటెడ్ స్థాయి అధికారిని లైజన్ అధికారిగా నియమించినట్లు ఆయన అన్నారు. సత్తుపల్లి, మధిర, బోనకల్ లోని గ్రామీణ ప్రాంతాల్లో సైతం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు. నిర్వహణపరంగా, భద్రతాపరంగా ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పరీక్షలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కలెక్టర్ ఐడిఓసి లోని స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా పత్రాలు, పరీక్షల సామాగ్రి పరీక్షా కేంద్రాలకు తరలింపు ప్రక్రియను పర్యవేక్షించారు. మొదటి సెషన్  పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షల సరళిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. కొనిజర్ల మండలం అమ్మపాలెం లోని బ్రౌన్స్ ఫార్మసీ కళాశాల, విజయ ఇంజనీరింగ్ కళాశాల, తనికెళ్ళ లోని జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు చేసిన కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు



అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నపత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం రెండవ సెషన్ లో జరిగే పేపర్-2 పరీక్షను కూడా ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, టీఎస్పీఎస్సీ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు కలెక్టర్ సూచించారు.



## ఏన్కూరులో ఘనంగా డాక్టర్స్ డే

**ఏన్కూరు జులై 1 (విజయం న్యూస్)**

ఏన్కూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాములు ను గుడ్ న్యూస్ స్కూల్ ఉపాధ్యాయులు, పలువురు గ్రామీణ వైద్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివరాజు, ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల వెంకటరమణ, సాయికుమార్, చిన్న, ప్రతిభా భారతి, నిఖిత, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఖమ్మంలో 'తెలంగాణ గర్జన సభ'

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ ఎక్కడుందీ అన్న నోటి నుంచే హస్తం పార్టీనే ఇంకా బలంగా ఉందని పించాడు. కారులో ఉక్కపోతకు గురవుతున్న నేతలకు, భవిష్యత్ లేక, అవకాశాలు రాని ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ ను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలిపాడు. దీంతో కాంగ్రెస్ లో చేరేందుకు నాయకులంతా ఆసక్తి చూపుతున్నారు. కేసీఆర్ మీద వ్యతిరేకత లేదన్న నోళ్లే... ఇప్పుడు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తరువాత.. కేసీఆర్ కు ఇంక కష్టమే అనిపించడంలో భట్టి విక్రమార్క తిరుగులేని విధంగా సక్సెస్ అయ్యా డు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ కు ముందు.. వెనుక అనేలా మార్చేశారు. మొత్తం రాష్ట్ర రాజకీయ యంత్రాంగమంతా తన చుట్టూ తిరిగేలా చేసుకోవడంలో భట్టి తిరుగులేని విధంగా సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఇంత వరకూ ఎవరూ పలకరించని నిరుపేద వర్గాలను భట్టి విక్రమార్క నేరుగా కలవడం విశేషం. పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క లేటెస్ట్ ట్రెండింగ్‌గా నిలిచారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఎన్నో సంచలనాలకు.. మరెన్నో ప్రజాసమస్యను గుర్తించడానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ ఎవరూ కన్నెత్తి చూడడానికి కూడా సాహసించని ప్రాంతాల్లో ప్రయాణిస్తూ.. స్వతంత్ర తెలంగాణ రాజకీయాలకు ఒక చుక్కానిలా మారాడు. ఆదిలాబాద్ జిల్లా మొదలుకుని రాష్ట్రవ్యాప్తంగా భట్టి పాదయాత్రతో కాంగ్రెస్ మేనియా మొదలైంది. తాజాగా ఖమ్మం నగరంలో తలపెట్టిన జన గర్జన సభతో భట్టి విక్రమార్క నామస్మరణ హోరెత్తుతున్నది.

### ముస్తాబైన ఖమ్మం

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న జనగర్జన సభ కోసం ఖమ్మం నగరం అందంగా ముస్తాబైంది. ఖమ్మం నగరంలో అడుగడుగునా మూడు రంగుల జండాలే దర్శనమిస్తున్నాయి. ఎటు చూసినా.. కాంగ్రెస్ ఫ్లెక్సీలతో సుందరంగా మారింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. పట్టణంలో ప్రధాన రహదారులు, చౌరస్తాలు, కూడళ్లు, విద్యుత్ స్థంభాలను కూడా కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో అత్యంత సుందరంగా అలంకరించారు.

### ప్రత్యేక ఆకర్షణలు

పట్టణంలో దాదాపు 45 అడుగుల కటౌట్స్, 20%శ%20 అడుగుల సర్కిల్ హోర్డింగ్ లు, భారీ కటౌట్ లు, పెద్దపెద్ద బెలూన్స్ ఎగరేశారు. అలాగే గ్రౌండ్ లో జనం కుర్చునే వద్ద సుమారు 18 ఎల్ఈడీ విద్యుత్ లైటింగ్స్, 17 సెంట్రల్ ఏసీలు, కూలర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే సభావేదికను అతిపెద్ద స్క్రీన్ ను ఏర్పాటుచేశారు. సుమారు 120 అడుగుల పొడవు, 17అడుగుల ఎత్తు కల్గిన స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే అక్కడికి వచ్చిన జనం ఎలాంటి ఇబ్బందులు పడోకుండా ఉండేందుకుగాను భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అందరికి తాగునీటిని అందించేందుకు ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎండలు మండుతున్న ప్రజలందరకు తగు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో భారీగా ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నాట్లు తెలిపారు. అత్యంత ఖరీదైన సౌండ్ బాక్స్ లను ఏర్పాటు చేశారు. ప్రజలందరు మీటింగ్ ను తిలకించే విధంగా భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు.

## ముువ్వాను చంపేస్తారా..? దమ్ముందా.?

మొదటి పేజీ తరువాయి..

**- నా అనుచరుల వెంట్రుక కూడా పీకలేరు...**

నా అనుచరుడు మువ్వా విజయబాబు ను చంపుతామని బెదరిస్తు పోస్టర్లు రిలీజ్ చేయడం కాదు... దమ్ముంటే నేరుగా వచ్చి నన్ను నా అనుచరులను ఢీకొనండి.... నన్ను అణగదొక్కడం చేతకాక నా అనుచరులను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకటి చెబుతున్నా రాసిపెట్టుకోండి వెంట్రుకలు కూడా పీకలేరు. ఫ్లెక్సీలు చింపించడం, సభకు వెళ్లారనే దురుద్దేశ్యంతో మంచినీటి సరఫరా నిలిపి వేసి వారిని రోజంతా తీవ్ర ఇబ్బందులు గురిచేశారు. ఐఏఎస్ స్థాయిలో ఉన్న మున్సిపల్ అధికారి పార్టీ తొత్తులాగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం.... మరో పక్క పోస్టర్ రిలీజ్ చేసి తన అనుచరుణ్ణి చంపుతామని బెదిరించినట్లు సాక్ష్యంతో సహా చూపిస్తే ఐపీఎస్ స్థాయిలో ఉన్న జిల్లా పోలీస్ ఉన్నతాధికారి ఎటువంటి సమగ్ర విచారణ చేపట్టకుండానే అటువంటిదేమి లేదని అధికార పార్టీ వారు రాసిచ్చిన స్క్రిప్టును మీడియా ప్రకటన చేసినట్లు స్పష్టమవుతోంది. ఈ ఘటన పై ఫిర్యాదు చేయడానికి వెళ్తే ఫిర్యాదు తీసుకొనేందుకు వెనుకాడుతూ.... ఎలాంటి ఫిర్యాదు చేయలేదనడం సరికాదు. కావాలని అధికారులు ఫిర్యాదును తీసుకోకుండా కాలయాపన చేస్తూ ఇటువంటి ప్రకటన చేయడం హాస్యస్పాదం. కావున ఇకనైనా ఈ అంశం పై సమగ్ర విచారణ జరిపి అట్టి వాల్ పోస్టర్ తయారు చేసి అతికించే ప్రయత్నం చేసిన వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

**- నేను నోరువిప్పితే తాతామధు ఉరేసుకోవడం ఖాయం**

రాజకీయాన్ని రాజకీయం లాగానే చేయాలనేది నాకు మొదట్నుంచి ఉన్న అలవాటు... అలా కాకుండా టార్గెట్ రాజకీయాలు చేస్తే అంతకు మించిన రాజకీయాలను నేను చేయగలను. అధికార మదంతో నువ్వు మాట్లాడుతున్నావ్... ఓ సారి నీ ఆగడాలు గురించి నోరువిప్పితే తాతా మధు ఉరేసుకోవడం ఖాయం. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే నా అనుచరులు నీ గోరి కడతారు తస్మాత్ జాగ్రత్త...! ఈ కార్యక్రమంలో మువ్వా విజయ్ బాబు, నెల్లూరి వీరభద్రం తదితరులు హాజరైయ్యారు.

# భట్టి పాదయాత్రపై రాహుల్ సంతృప్తి

**జన గర్జన సభ వేదికపై భట్టిని సన్మానించనున్న రాహుల్**

**జులై 02న ఖమ్మం కు రాహుల్ గాంధీ రాక**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రాష్ట్రంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర యాత్ర గురించి శనివారం నాడు రాహుల్ గాంధీ ఆరా తీసారు. ఆదివారం ఖమ్మంలో జరిగే భట్టి పాదయాత్ర ముగింపు బహిరంగ సభకు రాహుల్ గాంధీ రానున్న క్రమంలో గత 108 రోజులుగా తెలంగాణలో భట్టి చేసిన పాదయాత్ర ఫీడ్ బ్యాక్ తెలుసుకున్నట్టు ఏఐసీసీ వర్గాలు ఇచ్చిన విశ్వసనీయ సమాచారం. పాదయాత్ర గురించి తెలుసుకున్న తర్వాత రాహుల్ గాంధీ సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు తాను తెలంగాణ గర్జన సభ పైన భట్టి విక్రమార్క ను సన్మానించడానికి ఏర్పాట్లు చేయాలని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే కు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. తెలంగాణ పైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలో రాజకీయాల పైన ఎప్పటికప్పుడు సర్వేలు తెప్పించుకుంటున్నారు. ఆ నివేదికల ఆధారంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. రాష్ట్ర ఇంఛార్జ్ థాక్రేతో పాటుగా ముఖ్య నేతల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. సుదీర్ఘంగా యాత్ర కొనసాగిస్తున్న భట్టి ప్రధానంగా పేద ప్రజలతో మమేకం కావటం..వారి సమస్యల పైన సానుకూలంగా స్పందించటం పార్టీకి కలిసొచ్చే అంశంగా నేతలు రాహుల్ కు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యల పైన భట్టి ఎక్కువగా దృష్టి పెట్టారని..వాటి పైన స్పందిస్తున్న తీరుతో ప్రజల నుంచి పార్టీకి మరింత ఆదరణ పెరుగుతోందని రాహుల్ కు నివేదికలు అందాయి. కర్ణాటక తరువాత దక్షిణాదిన తెలంగాణ కాంగ్రెస్ కు కీలకంగా మారింది. తెలంగాణలో భట్టి విక్రమార్క్ పీపుల్స్ మార్చ్ యాత్ర కాంగ్రెస్ అగ్ర నేతల దృష్టిని ఆకర్షించింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం.. ప్రధానిగా రాహుల్ లక్ష్యమని భట్టి ప్రకటించారు. రాహుల్ నిర్వహించిన జోడో యాత్ర స్ఫూర్తిగా భట్టి విక్రమార్క్ ప్రజలతో మమేకం అవుతూ తన పీపుల్స్ మార్చ్ యాత్ర కొనసాగిస్తున్నారు. మార్చి 16న ఆదిలాబాద్‌లోని పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర జూలై 2న ముగియనుంది. ఖమ్మంలో జరిగే ఈ సభకు రాహుల్ గాంధీ హాజరుకానున్నారు. భట్టి పాదయాత్ర ద్వారా తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌లో జోష్ పెరిగింది. అప్పటి



వరకు ఎవరికి వారుగా ఉన్న నేతలను భట్టి పాదయాత్ర ఒకే వేదిక మీదకు తీసుకొచ్చింది. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాల పైన భట్టి ప్రజల మధ్యనే ఉంటూ పోరాటం ప్రారంభించారు. పేద ప్రజల సమస్యల పైన ఫోకస్ చేసారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ..పేద వర్గాలతో మమేకం అయ్యారు. అన్ని వర్గాల సమస్యలను తెలుసుకుని, ముఖాముఖి మాట్లాడుతూ, సభలు పెడుతూ.. ప్రజలతో నడుస్తూ భట్టి విక్రమార్క ప్రజలకు చేరువయ్యారు. పార్టీ నేతలతో భట్టికి ఉన్న సత్సంబంధాలతో అందరివాడుగా నిలిచారు. భట్టి యాత్రలో నేతలంతా పాల్గొని సంఘీభావం ప్రకటించారు. పార్టీ జాతీయ నేతలు హాజరై మద్దతిచ్చారు. రాష్ట్రంలోని సమస్యలపైన ఎక్కడికక్కడ స్పందిస్తూ..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే ప్రయోజనం ప్రజలకు వివరిస్తూ భట్టి తన యాత్ర సాగించారు. భట్టి ప్రజలతో మమేకం అవుతున్న తీరును రాహుల్ అభినందించారు. పార్టీ నాయకత్వం తోడుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జాతీయ స్థాయిలోనూ భట్టి పాదయాత్ర గురించి ఆరా తీస్తున్నారు. భట్టి పాదయాత్ర చేసిన ప్రాంతాల్లో ఆ వెంటనే బీఆర్ఎస్ నేతలు పర్యటించటం.. భట్టికి స్థానికులు ఫిర్యాదు చేసిన అంశాల పరిష్కారినికి చొరవ తీసుకోవటం ద్వారా భట్టి యాత్ర ఆ పార్టీలో ఎంత కలవరపాటుకు గురి చేస్తుందనేది స్పష్టం అవుతోంది. పాదయాత్ర సమయంలోనే పార్టీలో నేతల చేరికల పైన భట్టి ప్రత్యేకంగా దృష్టి సారించారు. పొంగులేటి వంటి నేతలు భట్టిని కలిసి ముందుకు సాగాలని నిర్ణయించారు. జూలై 2న ఖమ్మంలో జరిగే సభకు రాహుల్ హాజరు కానున్నారు. ధృఢ సంకల్పంతో ముందుకు దూసుకెళ్తున్న భట్టి విక్రమార్క పాదయాత్ర ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతలకు స్ఫూర్తిగా మారుతోంది.

# మాతృ పార్టీ సొంతగూటికి వెళ్తున్నా

**రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నేడు జరిగే జన గర్జన సభకు తరలి వెళ్దాం 50 వేలకు పైగా తరలి రండి**

**(విజయం న్యూస్-విజయం న్యూస్):**

నేను మీ కోరం కనకయ్యను మాట్లాడుతున్నా.. ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు సహచరులు స్నేహితులు సూచన మేరకు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్న. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీని బలోపేతం చేశా. అధికార పార్టీ అండతో అభివృద్ధి కోసం కాంగ్రెస్ నుండి గెలిచిన నేను బిఆర్ఎస్‌లో చేరా.. ఆ తర్వాత జరిగిన పరిణామాలన్నీ మీకు తెలిసిందే. అందుకే మాతృ పార్టీ సొంత గూటికి వెళ్లాలని నిర్ణయించుకున్న. మీ ఆదర అభిమానాలు నాకు కావాలి .నేడు జరిగే జన గర్జన మహాసభకు ఇల్లెందు నియోజక వర్గం నుంచి 50 వేలకు పై తరలి వెళ్దాం. నా అంతరంగాన్ని మీ ముందు ఆవిష్కరిస్తున్నాను. దయచేసి వినండి అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి బి ఆర్ ఎస్ లోకి వెళ్ళా అప్పటి సీఎం ఇచ్చిన హామీ మేరకు మాతృ పార్టీని వదిలి ఉద్యమం పార్టీలోకి వెళ్ళా .సీతారామ ప్రాజెక్టు ఇస్తానని కెసిఆర్ హామీ ఇచ్చిండు. 2016 ఫిబ్రవరి 18వ తేదీన టేకులపల్లి మండలం రోళ్ళపాడు వద్ద శంకుస్థాపన చేయించారు. 10 టిఎంసి ల రిజర్వాయర్ ఏర్పాటుకు సర్వేలన్నీ పూర్తి అయ్యాయి. ఫేస్ -1 లో రిజర్వాయర్ తో పాటు బయ్యారం బయ్యారం పెద్ద చెరువు బ్యాలెన్స్ రిజర్వాయర్ గార్ల మీది నుండి పాలేరుకు తీసుకువెళ్లే విధంగా సర్వే చేయించా. ఈ బృహత్తరమైన కార్యక్రమానికి కెసిఆర్ పచ్చజెండా ఊపి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. వెనువెంటనే సర్వే చేయించారు. ఫేస్ టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల 9 నియోజకవర్గాలకు కేటాయించారు. మనకి పట్టిన దరిద్రం ఏమిటంటే ఫేస్- 1 రద్దవడమేనని ఆరోపించారు,. తద్వారా రిజర్వాయర్ని కోల్పోయాం. అదేవిధంగా ఇల్లెందు నియోజక వర్గం సస్య శ్యామలం కావలసి ఉండగా అంతా కోల్పోయమన్నారు.



బయ్యారం పెద్ద చెరువు బ్యాలెన్స్ రిజర్వాయర్ అయ్యుండేదని, దీని ద్వారా స్టీల్ ప్లాంట్ పరిశ్రమకు చాలా అవకాశం ఉండేదన్నారు. వాటర్ సమస్య అనేది ఉండకపోయేది. నేను బిఆర్ఎస్ లో జడ్పీ చైర్మన్గా చేస్తున్నప్పటికీ సీఎంని కలిశా. సీత రామ ప్రాజెక్టు మా నియోజకవర్గంలో శంకుస్థాపన చేశారు. మమ్మల్ని కనికరించమని వేడుకున్నాను. అయితే అదనపు ఆయకట్టు ఇస్తానని మాట ఇచ్చారు .ఫేస్ -2లో నుండి అదనపు ఆయకట్టు ఇల్లందుకు తీసుకొచ్చే విధంగా రూపకల్పన చేశారు. అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే ల ప్రస్తుత హవ. నేను పోరాడి తెచ్చిన సీతారామ ప్రాజెక్టు ఈరోజు కోల్పోయాం. అందుకే నా పదవికి త్యాగం చేస్తూ నా సొంత పార్టీ కి వెళ్తున్న. ఇది మీరంతా గమనించాలి. నా హయాంలో 1100 కోట్లు నిధులు తీసుకువచ్చా .ఇప్పుడు జరిగేటివన్నీ నా హయాంలో మంజూరైనవి. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా మున్సిపాలిటీకి 120 కోట్లు తీసుకువచ్చిన ఘనత నాకే దక్కింది. ఇది మీరు పూర్తిగా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

## బయ్యారం విషయానికి వద్దాం

నా హయాంలో పది సార్లు ఢిల్లీ వెళ్ళా. గనులు పరిశ్రమల శాఖ మంత్రిని కలిసి వినతి పత్రాలు అందించారు. విభజన సమయంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత వచ్చిన పాలకులు దృష్టి సారించలేదు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. బయ్యారంలో 12 కోట్ల టన్నుల ముడి ఖనిజం ఉంది పరిశ్రమ ఏర్పాటు చేస్తే 30 సంవత్సరాలు నిరంతరంగా నడుస్తోంది. విశాఖలో ఉన్న స్టీల్ ప్లాంట్ కు ఎటువంటి గనులు అనుసంధానం లేదు. బైలాడిల్లా కర్ణాటక ,చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి ఖనిజాన్ని తెప్పిస్తున్నారు .కేవలం నీటి ఆధారంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేశారు .బయ్యారంలో ఖనిజంతోపాటు కాలుష్యాన్ని ఎదుర్కొనే దట్టమైన అడవులు చుట్టూ నీరు సమీపంలోని కేటీపీఎస్ పవర్ గ్రిడ్ ఉన్నాయి. వీటి ద్వారా ప్లాంట్ కు అనుకూల అంశాలు మెరుగవుతాయి. పక్కనే మూడు కిలోమీటర్లలో కృష్ణ రైల్వే హైవే ఉంది. ట్రాన్స్పోర్టు ఈజీగా ఉంటుంది. అయినపటికీ నా హయాంలో పోరాటం చేశా. ఆ తర్వాత వచ్చిన వాళ్ళు కేవలం ఉనికి కోసమే పోరాడారు. పట్టించుకున్న దాఖలు లేవు. మాజీ ఎంపీ శ్రీనన్న నేతృత్వంలోనే అడుగులు వేస్తా. ఆయన చూపించిన బాటలో నడుస్తా. భట్టివిక్రమార్క రేవంత్, రేణుక చౌదరి ,ఇతర కాంగ్రెస్ పెద్దలంతా మూడు దశాబ్దాలుగా నాకు సుపరిచితులే. దయచేసి ఆలోచించండి జనగర్జన సభను విజయవంతం చేయాలి.

# బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన పిడమర్తి

- ఈ 9 సంవత్సరాల కాలంలో ఏంతో వివక్షత అనుభవించా
- సి.ఎం కెసిఆర్ దళితులను మోసం చేసిండు
- ఉద్యమకారులపై వివక్ష చూపించిండ్రు
- అమరవీరుల పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నరు
- విలేకర్ల సమావేశంలో మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

దళితులను సిఎం చేస్తా అంటే టి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన, సి.ఎం చేయలేదు. డిప్యూటీ సి. ఎం చేసి ఆయనను బర్తరఫ్ చేయడం, ఎందుకు చేశారో కూడా ఇప్పటి వరకు కారణం చెప్పకపోవడం, దళితులకు మూడేకరాలు అంటూ మోసం చేయడం పట్ల బీఆర్ఎస్ పార్టీపై, సీఎం కేసీఆర్ నిర్ణయాలను తప్పుపడుతూ బీఆర్ఎస్ పార్టీకి, పదవులకు రాజనామా చేస్తున్నట్లు ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఆరోపించారు. ఇప్పుడు దళితబంధు ద్వారా దళితులకు రావాల్సిన డబ్బులను ఎమ్మెల్యేల పరం చేస్తుండ్రు. మాదిగలకు మంత్రి పదవి ఇవ్వలేదని,. ఎస్సీ వర్గీకరణ చేయలేదు. ఎస్సీ రిజర్వేషన్ 20 శాతానికి పెంచలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో జెండా పట్టి, జై కొట్టిన వారికి జైలుకి వెళ్ళినవారికి ఫింఛన్ ఇవ్వలేదని, 2018 ఎన్నికల్లో ఓడిపోతే కనీసం పలకరింపు చేయలేదన్నారు. ఆయన బిడ్డకు ఎమ్మెల్సీ, ఆయన బంధువుకు చైర్మన్ పదవి ఇచ్చిండ్రు. తనకు ఓట్లు వేయలేదని ఖమ్మం జిల్లా అభివృద్ధి పై సవితి ప్రేమ చూపిస్తున్నాడని ఆరోపించారు. దళిత నాయకులు సాయన్న, గూడ అంజన్న, సాయి



చందులకు అధికార లాంచనాలతో అంత్యక్రియలు చేయకుండా కుల వివక్షత చూపించిండ్రని అందుకే నాకు ఆ పార్టీపై నమ్మకం పోయిందన్నారు.

**సోనియ గాంధీకి ధన్యవాదములు తెలిపేందుకే కాంగ్రెస్లో చేరుతున్నా... పిడమర్తి రవి**

నాలుగు దశాబ్దాల పోరాటానికి ముగింపు పలికింది సోనియా గాంధీ. తెలంగాణ ఇచ్చి రెండు రాష్ట్రాల అధికారాన్ని కోల్పోయింది. ఆమెను కె.సి.ఆర్ మోసం చేసిండు. టీ.ఆర్.ఎస్ పార్టీని కాంగ్రెస్లో విలీనం చేస్తానని అబద్దాలు ఆడిండు. తెలంగాణను ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని పిడమర్తి రవిస్పష్టం చేశాడు. ఉద్యమకారుల ఆకాంక్ష నెరవేర్చుతా. తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్నవారికి పింఛన్, డబుల్ బెడ్రూంల అవకాశం వచ్చేటట్లు కృషి చేస్తానని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని సోనియా గాంధీ లేకపోతే తెలంగాణనే లేదని ఆమె పార్టీలో పని చేయటం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. 4 సంవత్సరాలు అపాయింట్మెంట్ ఇవ్వలేని వారు, 4 విషయాలు నాతో మాట్లాడలేని వారు, నాకు రాజకీయ అవకాశాలు ఇస్తారని నమ్మకం లేదు. నమ్మకం లేని దగ్గర ఉండకూడదని పార్టీని వీడుతున్నాని స్పష్టం చేశారు. బాయ్ బాయ్ కేసీఆర్..బాయ్ బాయ్ బీఆర్ఎస్ అంటూ ముగించారు.

# కాంగ్రెస్ పెద్ద స్కామ్‌ల పార్టీ

**భట్టిని ఓడించాలని చూసినోళ్లతో మాట్లాడేవారినేమనాలి**

**కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడిస్తాం**


**విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతామధు**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ పెద్ద స్కాముల పార్టీ అని గతంలో వర్ణించిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం ఆ పార్టీ చేసుకున్న దౌర్భాగ్యమని ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతామధుసూదన్ ఆరోపించారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సీఎల్పీ సభ్యుడు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లపై తీవ్రస్థాయిలో నిప్పులు జరిగిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్ అన్నారు. మధిర నియోజకవర్గ ఎన్నికల్లో తనను ఓడించేందుకు గతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ ముఖంలో పెట్టుకొని తిరుగుతున్నాడని ప్రశ్నించిన భట్టి విక్రమార్క..! ప్రస్తుతం ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలో గుత్తేదారుడైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని చేర్చుకుంటున్నారో చెప్పాలన్నారు. అధికార పార్టీ కక్ష సాధింపులు చేస్తుందంటూ ఆరోపణలు చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి రోజురోజుకు మరింత దిగజారుతున్నాడు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నీ ఖమ్మం జిల్లా ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: మొదటిగా గతంలో కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను మీడియా సమావేశంలో ప్రదర్శించిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేరికపై అమితానందం వ్యక్తం చేస్తున్న మధిర నియోజకవర్గ శాసనసభ్యుడు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గతంలో పొంగిలేటిని ఉద్దేశించి మాట్లాడిన



ఆరోపణలను మీడియా సమావేశం వేదికగా మీడియా మిత్రులకు ప్రదర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో ఏ ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఆకాశాన్ని ఎత్తుతూ మాట్లాడిన విషయాన్ని మీడియా మిత్రులకు గుర్తు చేస్తూ వీడియోను ప్రదర్శించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కొనసాగుతున్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకమై పోడు పట్టాల పంపిణీనిపై అవాకులు చవాకులు పేలారు. రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాల పంపిణీ ప్రతిపక్ష నాయకులకు కనిపిస్తుందో లేదో చెప్పాలి.. ? పోడు భూముల రైతుల తరపున, జిల్లా ప్రజల తరపున, జిల్లా పార్టీ తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు..భట్టి విక్రమార్క గుత్తేదారులంటూ బిఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేయడం సరికాదు. బట్టి విక్రమార్క ఒక గుత్తేదారుడు. తను కాంట్రాక్టులు చేయడం లేదని చెప్పే ధైర్యం బట్టి విక్రమార్క ఉందా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పడాల నాగరాజు, రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, కార్పొరేటర్ కమ్మర్తపు మురళి గారు, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, కోడిరెక్క ఉమా శంకర్, ఎస్డీ బుర్హాన్ పాల్గొన్నారు.


పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభ,
శ్రీ రాహుల్ గాంధీ గారి నేతృత్వంలో,
జులై 2న ఖమ్మంలో జరగనున్నది...
02
జులై
2023
వైరా రోడ్, ఖమ్మం
నియంత పాలకులను గద్దె దించేందుకు
ఇది అంతం కాదు ఆరంభం మాత్రమే...
జన గర్జన సభ